అభివృద్ధిని చూసి ఓటేయండి

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- కాంగ్రెస్, బీజేపీని నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్లలో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

పెద్దకొత్తపల్లి, మే 11: కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటువేయాలని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కోరారు. శనివారం మండలంలోని వెన్నచర్లలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ కేసీఆర్ ఏర్పాటు చేసిన గురుకులాల్లో ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించామన్నారు. గ్రామాల్లోని బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యలో ఉన్నతులుగా ఎదగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను లోక్‌సభకు పంపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిలాశ్‌రావు, పవన్‌కుమార్‌శర్మ, విండో డైరెక్టర్ కృష్ణశర్మ, కొండయ్య, లింగస్వామిగౌడ్, దేవరాజు, లింగస్వామి, సుబ్బయ్య, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం

కల్వకుర్తి, మే 11: బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపుతోనే పేదల జీవితాల్లో వెలుగులు వస్తాయని, కారు గుర్తుకు ఓటు వేసి ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు శనివారం కల్వకుర్తి మండలంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పంజుగులలో బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు గణేశ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మొండి చేయి చూపించిందన్నారు. కాంగెస్, బీజేపీ పార్టీలని నమ్మి ఓటు వేస్తే నిలువునా ముంచుతారని ఓటర్లకు వివరించారు. పేద ప్రజల పక్షాన నిలిచేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని, కారుగుర్తుకు ఓటేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే పేదలకు మేలు జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజియాదవ్, బీఆర్ఎస్ నాయకులు చెన్న కేశవులు, వెంకటయ్య, ఆంజనేయులు, బాలస్వామి, ఆంద్రయ్య,యశ్వంత్, కృష్ణ,శ్రీశైలం, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, మే 11: మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్పీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి, వ్యవసాయ కూలీలను కలిసి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు సిరసనగండ్ల శేఖర్, ఎంఎస్‌గౌడ్, ప్రసాద్, వెంకట్, జగన్, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, జంగిలి రవి తదితరులు పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, మే 11: మండల కేంద్రంతో పాటు రంగాపూర్, సర్వారెడ్డిపల్లి, నిజాంబాద్, మిట్టసదగోడు, పోల్కంపల్లి, చౌదర్‌పల్లి, తుమ్మలపల్లిలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ ఆగడాలను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సురేందర్, సత్యం, నర్సింహారెడ్డి, అంజి, లక్ష్మయ్య, జలంధర్, పరశురాములు, తిరుపతయ్య, నాగేశ్, చంద్రమౌ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, మే 11 : తిమ్మాజిపేట మండలంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం చివరి రోజు ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే బాగున్నాయని ప్రజలు అంటున్నారన్నారు. ప్రవీణ్‌కుమార్‌కు ఓటు వేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచులు వేణుగోపాల్‌గౌడ్, హర్యానాయక్, రవినాయక్, సత్యం, మాజీ మార్కెట్ డైరెక్టర్ హుస్సెని, స్వామి, నాయకులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, మే 11 : అమ్రాబాద్, పదర మండలాల్లో శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం పార్టీ నాయకుల ప్రచారం జోరుగా కొనసాగింది. పదర మండల కేంద్రంలో బీఆర్ఎస్ వర్కింగ్ మండలాధ్యక్షుడు గోళి శ్రీనివాసులు స్థానిక నాయకుల తో కలిసి ఇంటింటి ప్రచారా న్ని చేపట్టారు. ఈ సందర్భం గా డమ్మి ఈవీఎంలను ప్రజలకు చూపుతూ కారు గుర్తుకు ఓటువేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్మ వెంకటయ్య, ముత్యాలు, ఎడ్మ శ్రీను, అజయ్, ఎల్లయ్య, అనిల్, రేణు, నిరంజన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో..

కోడేరు, మే 11 : మండల కేంద్రంతోపాటు, వడ్డెర కాలనీ, నాగులపల్లి, నాగులపల్లి తండా, బాడుగదిన్నె, నర్సాయపల్లి గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు కోసం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిసన్ నాయక్, ఆర్‌కే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రామకృష్ణ, నాయకులు యాపచెట్టులాలు, రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మే 11 : బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలిపే లక్ష్యంగా పెంట్లవెల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, ఎస్‌కే ఖాజా, వెంకటేశ్వర్లు, విజయరామారావు, డాక్టర్ బ్రహ్మయ్య, రఫి, రామకృష్ణ, రామచందర్‌నాయుడు, కురుమయ్య, సుమన్ గౌడ్, వెంకటస్వామి, గోపి, కురుమూర్తి, బాలస్వామి, శ్రీను, రమణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కల్వకుర్తి మండలంజిలెల్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తిమ్మాజిపేట మండలం మరికల్‌లో..

పెంట్లవెల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హామీలను అమలు చేస్తాం: మంత్రి జూపల్లి

కోడేరులో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడేరు, మే 11 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. కోడేరులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే ఈఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. ఆగస్టు 15లోగా రూ.2లక్షల రుణ మాఫీని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు లీటరు పెట్రోలు ధర కేవలం రూ.50లు ఉన్నదని బీజేపీ పదేళ్ల కాలంలో రూ.110 లకు చేరిందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, మహేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌యాదవ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ అబ్దుల్‌కరీం, జగదీశ్వర్‌రావు, సురేందర్‌రెడ్డి, సీపీ ఎం నాయకులు లక్ష్మయ్య, రవిపాల్గొన్నారు.

నిరంతరం పనిచేస్తా

పెద్దకొత్తపల్లి, మే 11 : కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి నిరంతరం పని చేస్తానని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని దేవునితిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో ఉపాధి కూలీలను కలిసి మల్లు రవిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

హామీలను విస్మరించిన మోదీ సర్కారు

- ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కిగౌడ్, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి రూరల్, మే 11: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన మోదీ సర్కార్ తిరిగి ప్రజలను మోసం చేసేందుకు యత్నిస్తోందని ఏఐసీసీ కార్యదర్శి మధుయాష్కిగౌడ్, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ తిరిగి అధి కారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తారని ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తారన్నారు. వికసిత్ భారత్ అనిచెప్పి పేదల సొమ్మును కార్పొరేట్ సంస్థలకు అప్పగించి వికటించిన భారత్‌గా తీర్చిదిద్దారని విమర్శించారు. దేశ సంపదను కాపాడడం, ఉమ్మడి పాలమూరు జిల్లా సమగ్రాభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. 13వ తేదీన ప్రజలు విజ్ఞతతో ఓటు వేసి అభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ బాలాజీసింగ్, ఇందిరాశోభన్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, ఆనంద్‌కుమార్, సురేందర్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

బిజినేపల్లి మండలంలో మాట్లాడుతున్నఎమ్మెల్యేరా జేశ్‌రెడ్డి

తిమ్మాజిపేట, మే 11 : ప్రజాసేవ కోసం వచ్చా.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా శనివారం మండలంలోని అప్పాజిపల్లి, గొరిట గ్రామాల్లో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవిని గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నా రు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విస్తృత ప్రచారం

బిజినేపల్లి, మే 11 : మండలంలోని వట్టెం, కారుకొండ, సల్కర్‌పేటలో శనివారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని గెలిపించాలని కోరారు.

రైతులు సహకరించాలి:ఎమ్మెల్యే వంశీకృష్ణ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

బల్మూరు, మే 11 : ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణానికి రైతులు సహకరించాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శనివారం కాంగ్రెస్ఎంపీ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా బల్మూరులో నిర్వహించిన రోడ్‌షో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. అనంతవరం, బల్మూరు, అంబగిరి, మైలారం గ్రామాలకు దూరంగా ఇండ్లకు ఇబ్బంది లేకుండ రీడిజైన్ చేసి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిర్మాణం చేస్తామన్నారు. నార్లాపూర్ నుంచి నీరు వచ్చే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలందరు ఎన్నికలల్లో పాల్గొన్ని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, కాశన్నయాదవ్, రాంప్రసాద్, రాధాకృష్ణ, సునీల్‌రెడ్డి, శివగౌ డ్, మోహన్ రెడ్డి, నర్సింగ్‌రావు, సుధాకర్‌గౌడ్, శ్రీనివాసులు, దేశ్యనాయక్, శంకర్‌నాయక్, తిరుపతిరావు, బాలయ్య, ఎంపీటీసీలు ఆంజనేయులు, నారాయణ ఉన్నారు.

ఆర్ఎస్పీ సేవలు ఎంతో అవసరం

మాట్లాడుతున్న గోళి శ్రీనివాస్ రెడ్డి

వెల్దండ, మే 11: బీఆర్ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సేవలు పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో అవసరమని, ఆయన గెలుపు కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం వెల్దండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక మోసం చేసిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజల తరపున పోరాటం చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కార్తుకు ఓటే సి లక్ష పై చిలుకు మెజార్టీతో ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహాముదిరాజ్, గ్రామస్తులు మైసయ్య, ఎండీ ఖలీల్, లాలయ్య, యాదయ్య, మల్లయ్య, జంగయ్య, రామచంద్రయ్యగౌడ్, వెంకటయ్య, కొండల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి: మాజీ ఎమ్మెల్యే గువ్వల

గట్టుతుమ్మెన్‌లో ప్రచారం చేస్తున్న గువ్వల బాలరాజ

బల్మూరు, మే 11 : ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలో కారు గుర్తు పై ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండలంలోని గట్టుతుమ్మెన్, మహదేవుపూర్ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలను కలిసి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, నర్సయ్య, నాగరాజు, భాస్కర్‌రెడ్డి, రాములు, తిరుపతయ్య, రాము, నాగయ్య, కుమార్ పాల్గొన్నారు.

నిస్వార్థ వ్యక్తి ఆర్ఎస్పీ : బీరం

విలేకరులతో మాట్లాడుతున్న బీరం

కొల్లాపూర్‌రూరల్, మే 11 : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పేద పిల్లల భవిష్యత్ కోసం పరితపించే నిస్వార్థ వ్యక్తి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆర్ఎస్పీ గెలిస్తే నాగర్‌కర్నూల్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

అమ్రాబాద్, మే 11 : సోమవారం జరిగే పార్లమెంట్ ఎన్నికలకు అమ్రాబాద్, పదర మండలాల్లో పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయా మండలాల తాసీల్దార్లు సరిత, రామ్‌కోటి శనివారం తెలిపారు. అమ్రాబాద్ మండలంలో మొత్తం 28వేల పైచిలుకు ఓటర్లు తమ ఓటు హక్కును 44 పోలింగ్ కేంద్రాల్లో వినియోగించుకోనున్నట్లు ఆమె తెలిపారు. 250 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. పదర మండలంలో మొత్తం 17వేల మంది ఓటర్లు 19 పోలింగ్ కేంద్రాల్లో ఓట్లు వేస్తారని వంద మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహిస్తారని తాసీల్దార్ రామ్‌కోటి తెలిపారు. ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

మూత పడ్డ వైన్ షాపులు

అచ్చంపేటటౌన్, మే 11 : మే 13వ తేదీన జరగబోయే ఎంపీ ఎన్నికల సందర్భంగా కోడ్ నిబంధనల మేరకు అన్ని వైన్ షాపులను శనివారం సాయంత్రం 6 గంటలకు సీజ్ చేశామని అచ్చంపేట ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య తెలిపారు. ఎన్నికల నిబంధనల మేరకు వైన్ షాపులను మూసివేసి సీజ్ చేశామని తిరిగి మే 13వ తేదీన పోలింగ్ అనంతరం సీజ్ చేసిన వాటిని ఓపెన్ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై సతీశ్‌కుమార్, ఎక్సైజ్ సిబ్బంది ఆంజనేయులు, నవీన్, పరమేశ్, కానిస్టేబుల్ ఉషారాణి పాల్గొన్నారు.

మూడో విడుత ర్యాండమైజేషన్ పూర్తి

- పర్యవేక్షించిన రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

ర్యాండమైజేషన్‌ను పరిశీలిస్తున్న రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, మే 11: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల సిబ్బందికి శనివారం మూడో విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించగా ఎన్నికల అధికారి ఉదయ్‌కుమార్, సాధారణ ఎన్నికల పరిశీలకులు రుచేశ్‌జైవన్షీ పర్యవేక్షించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ హాల్‌లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో పోలింగ్ సిబ్బందికి సంబంధించిన మూడోవ విడుత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 905 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మూడో విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఐదు నియోజకవర్గాలకు గానూ 103 టీమ్స్ ఏర్పాటు చేశామన్నారు. 905 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఇద్దరు పోలింగ్ సిబ్బంది ఉంటారని, పోలింగ్ సిబ్బందికి, సూక్ష్మ పరిశీలకులకు ఆయా రిటర్నింగ్ అధికారులు ఆదివారం పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఉత్తర్వులు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్, సీతారామారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 13వ తేదీన ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని, ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ శనివారం ప్రకటనలో కోరారు. ఈసారి ఓటింగ్‌కోసం గంట సమయం పొడిగించినట్లు తెలిపారు. నిర్ణీత సమయంలోగా వచ్చే వారికి కూడ ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 63,328 యువత తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చూడాలన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బరిలో మొత్తం 19 మంది అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ పరిధిలో మొత్తం 17,38,254 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 8,64,875 మంది పురుషులు కాగా, 8,73,340 మంది స్త్రీలు ఓటర్లుగా ఉన్నారని తెలిపారు. 39 మంది థర్డ్ జండర్ ఓటర్లు ఉన్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 1,264 లొకేషన్లలో 1,944 పోలింగ్ స్టేషన్లు ఉండగా, పోలింగ్ స్టేషన్లు 113 ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బ్యాలెట్ యూనిట్లు 5,111, కంట్రోల్ యూనిట్లు 2,543, వీవీ ప్యాట్లు 2,725 వినియోగిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ పరిధిలో 493 మంది ఓట్ ఫ్రమ్ హోమ్ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వెల్లడించారు.

అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

కల్వకుర్తి రూరల్, మే11: పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో శనివారం డీసీహెచ్ఎస్ రమేశ్‌చంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సుల ఆరాధ్యురాలు జాయ్ మెర్సీ చిత్ర పటానికి ని వాళులర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దవాఖాన సూపరింటెండెంట్ శివ రాం మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సేవలందించడంలో నర్సుల పాత్ర చాల గొప్పదన్నారు. కార్యక్రమంలో వైద్యులు, హెడ్ నర్సులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

అమ్రాబాద్, మే 11 : మండలంలోని మన్ననూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయం పీవీటీజీ బాలుర ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుకునేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్ చెంచు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల పద్మావతి శనివారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు చెందిన ఆసక్తి గల చెంచు విద్యార్థులు ఈనెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, అర్హత ఆసక్తి గల విద్యార్థులు ఆధార్, బోనఫైడ్, టీసీ, పీవీటీజీ కుల ధ్రువీకరణపత్రం తీసుకొని పాఠశాలలో సమర్పించాలని పేర్కొన్నారు.

నాగర్‌కర్నూల్‌కు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తిమ్మాజిపేట, మే 11 : నాగర్‌కర్నూల్‌లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొనేందుకు తిమ్మాజిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి నాగర్‌కర్నూల్‌కు తరలివెళ్లారు.

బీఆర్ఎస్ నుంచి పలువురి సస్పెన్షన్

పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నారంటూ పలువురు నాయకులను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న పీఏసీసీఎస్ డైరెక్టర్ శ్రీరాములు, మైనారిటీ మండలాధ్యక్షుడు అశ్వక్, నాయకులు బాలస్వామి, రమేశ్‌తో పాటు ఇద్దరు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌ను సస్పెండ్ చేసినట్లు వారు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు నర్సిరెడ్డి, నవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేటలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి నుంచి బైక్ ర్యాలీగా నాగర్‌కర్నూల్ బయలుదేరిని బీఆర్ఎస్ శ్రేణులు

బైక్ ర్యాలీ

బిజినేపల్లి, మే 11 : మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన బైక్ ర్యాలీ కోసం పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలి వెళ్లా రు. అంతకు ముందు ఇంటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.